# సాయితో తల్లి అనుభవాలు

## షిర్డీసాయి అంకితభక్తురాలు

- మాతీ శివమ్మతాయి



తెలుగు అనువాదములు
పెంద్యాల శ్రీనివాస్
డా॥ ఓరుగంటి ప్రసాద్

భారతదేశములో ఎక్కడ లేని విధముగా
బాబాగారు భిక్ష పాత్రలో నుంచుని వున్నవిగ్రహము.



మొదటి ప్రచురణ – 2020 సంవత్సరము

కాపీలు – 500

వెల రూ. – 50

ప్రచూరణ మరియు ప్రతులకు శ్రీశిరిడి సాయిబాబామందిపము
రోడ్ నెం.4 లక్ష్మీ నగర్ కాలనీ
సైదాబాద్, హైదరాబాద్,తెలంగాణా.
ఫోన్ 8019262315,7702003403,7660999338.

డివివి శ్రీలక్ష్మీ గ్రాఫిక్స్యా 9908846121
ప్రింటింగ్ శ్రీసాయిరాం ప్రింటర్స్ హైదరాబాద్.
040 23232316.

## తొలి పలుకు

ఈ చిరు గ్రంథము ఉన్నత ఆధ్యాత్మిక స్థాయిని పొంది, బెంగుళూరులో రూపణ అగ్రహారమునందు శిరిడిసాయి ఆశ్రమమున జీవించిన సాయి అంకిత భక్తురాలు మాతా శివమ్మతాయి, వారిని గురించిన జీవిత సంగ్రాహము.

మాతగారిని స్వయముగా దర్శించినపుడు, వారు తమతో సంభాషించినవిధముగనే ఉన్నత ఉపాధ్యాయులు, డాక్టరు సత్యపాల్ రుహేలాగారు, ఆంగ్లమునను, హిందీభాషలోను మాతా శీవమ్మాతాయిని గురించిన గ్రంథములను విడుదల చేసినారు. తమిళములో శ్రీ యుతులు సి.రా.కోదండరామన్ గారు అనువదించియున్నారు.

మాతా శివమ్మాతాయి గారి జీవిత చరిత్ర సంగ్రహమును ఆంధ్ర భాషలో అనువధించుటకు సందర్భమును ఒసగిన శ్రీ యుతులు చిల్లర కృష్ణమూర్తి గారికి నమస్కారములు.

మాతా శివమ్మాతాయి తన జీవితకాలములో అనేక పర్యాయములు శిరిడి యాత్రను ధననజావి చేసి యున్నారు. శిరిడి సాయి అద్భుతలీలను స్వయముగా చూసిన ధన్యజీవి. ఈమే పూర్వ్రశమము పేరు రాజమ్మ శిరిడి సాయి అనుగ్రహించిన నామము శివమ్మాతాయి.

మాతగారు బెంగళూరు రూపణ అగ్రహారముతో ఆశ్రమమును ఏర్పరచిరి. సాయి ఆజ్ఞమేరకు నల్లపాలరాతితో రూపొందించిన ఒక సాయి మార్తిని భిక్షుకుని రూపముగ, ఒక సాయి మూర్తిని, రెండు మందిరములుగా ఆశ్రమములో స్థాపించియున్నారు. వీరు ఒక పాఠశాలను గూడ ఏర్పరిచిరి. అది యిప్పుడు ఉన్నత పాఠశాల స్థాయిని సాధించియున్నది.

మాతా శివమ్మాతాయి గారు భక్తుల క్షేమము కొరకు తన జీవితాంతము పాటుపడిన వారిలో అగ్రగణ్యులు సాయి భక్తులు అనేకులు ఆమెను భక్తిపూర్వకముగ సేవించి ఆమె వద్ద సలహాలను పొంది, తమతమ జీవితములలో కష్టములను వీడి, శాంతి భద్రతలను పొందియున్నారు.

ప్రస్తుతము, శ్రీయుతులు సంపంగి (రాము) మరియు వెంకటరాజు అను యిరువురు మందిరమున సాయిబాబా పూజలు చేయుచున్నారు. ప్రప్రధమమున, వీరు చిన్న బాలురుగ 7 సంllలు ప్రాయమున వుండునపుడు నయముచేయజాలని ఒక చర్మ వ్యాధితో బాధ పడుయుండిరి. వీరి తల్లిదండ్రులు యితరుల సలహాల ననుసరించి ఈ బాలురను  మాతా వద్దకు తెచ్చిరి. మాతా సాయిబాబా వూదిని యిచ్చి ఆశ్రమముననే కొన్నిరోజులు వుండమనిచెప్పి. చర్మ వ్యాధిని పూర్తిగా నయముగావించిరి. అప్పటినుండి ఆబాలురు యిరువురు ఆశ్రమముననే నివశించసాగిరి. మాతకు పూజలు,యితర కృత్యములందు సహాయముపడుచుండిరి.

మాతాశివమ్మాతాయి 105 సంllలు జీవించిరి. చివరకు 11వ రోజు జూలైనెల 1994 సంllన సమాధి చెందిరి. ఆశ్రమములోనే వీరి సమాధిని ధర్శించగలరు.

సాయి భక్తులు మాతా శివమ్మాతాయి జీవిత సంగ్రహమమును పఠించి, ఆమె దీవెనలను పొందగలరు.

ఆశ్రమము చిరునామా –

రూపన్ అగ్రహార్
10th main road
NGR Layal
Rupena Agrahar
Bommena halli
Bangalore - 560068

Phone : 097424430241

**ఇట్లు,వినయవిధేయతలతో**

శిరిడిసాయి భక్తుడు
పెద్యాల శ్రీనివాస్.
డాll ఓరుగంటి ప్రసాద్

## షివమ్మాతాయి

నా యుక్త వయస్సు.

నా పేరు షివమ్మాతాయి. నాగురువైన శిరిడి సాయిబాబా ఆయన జీవితకాలంలోనే నాకు ఈ పేరును అనుగ్రహించారు. నా తల్లిదండ్రులు నాకు ఇచ్చిన పేరు రాజమ్మ. ఆ రోజులలో మద్రాసు మాగాణమునకు చెందిన కోయంబత్తూరు జిల్లాలోని వెళ్లైకినరు యను గ్రామమున 1891 సం॥న మే నెలలో (తమిళ నెల వైకాసి, 16వ తారీకకు) మధ్యాహ్నము 1 గం॥కు నేను జన్మించాను. నా తండ్రి పేరు వేలప్ప గవుండరు. వ్యవసాయం. తల్లి పేరు పుష్పవతి అమ్మాళ్. మా తల్లిదండ్రులకు మేము నలుగురు సంతానము. నేను పెద్దదానిని. చెల్లెలి పేరు వళ్లియమ్మ. నా తమ్ముళ్ళ పేర్లు పొన్ను సామి గవుండరు మరియు కందసామి గవుండరు.

మా నాన్నగారు వారి సహోదరులతో ఉమ్మడి కుటుంబముగ జీవించుచు వచ్చారు. మా పెదనాన్న తంగవేలు గవుండరు, లౌకిక జీవితమును వదలివైచి, ఆధ్యాత్మిక జీవితము గడుపసాగారు. ఆయనకు దైవభక్తి మిక్కిలి హెచ్చు. గ్రామ పరిసర వాతావరణములో మేము సుభిక్షముగ జీవింపసాగాము.

నా తల్లిదండ్రులు దైవభక్తి గలవారు. నిరాడంబరజీవులు మా కుటుంబ సభ్యులను, మమ్ములను, అందరిని ప్రేమతో చూసెడివారు.

1904 సం॥న నాకు 13 సం॥లు వయస్సునందు, సుబ్రహ్మణ్య గవుండరు యను వ్యక్తితో వివాహము జరిగెను. మొదట ఆయన మేస్త్రీ పని చేయువారు. తరువాత కోయంబత్తూరు మిల్లులో సూపర్ వైజర్గా ఉద్యోగము చేశారు. వివాహమైన ఒక సంవత్సరములో నేను ఒక కుమారునికి జన్మనిచ్చాను. శిశు వునకు మణిరాజ్ యని పేరు పెట్టాము. మేము ముగ్గురము సంతోషముగ జీవితము గడపసాగాము.

### 2. షిర్డి సాయిబాబాతో నా మొదటి పరిచయం.

సన్యసించిన, నా పెదనాన్నగారు, తంగమేలు గవుండరుకు, దేశమంతటయూ ఆధ్యాత్మిక మార్గమున ప్రసిద్ధిచెందిన వారలతో సంబంధము కలిగి యుండిరి. ఆవిధము గా ఆరోజులలో, దక్షిణ భారతదేశమున ప్రఖ్యాతి చెందిన శిరిడి సాయిబాబాతో ఆయనకు పరిచయముండెను. అప్పుడునాకు 15 సం॥లు. నాకుమారుడు మణిరాజునకు వయస్సు 1 సం॥ము. ఒక రోజు నా పెదనాన్న తంగవేలు గవుండరు కోయంబత్తూరు, సమీపమున వున్న పొల్లాచి యను వూరు ప్రక్కన ఒక గ్రామమునకు షిర్డి సాయిబాబాను తనతో పిలిచికొని వచ్చిరి. ఇది 1906వ సం॥న జరిగినది. అప్పుడు బాబాకు 71 సం॥లు. వయస్సు వుంటుంది.

నా పెదనాన్న బాబాను పిలుచుకొని వచ్చిన ఆ గ్రామమునకు బాబాను దర్శించుటకు ప్రజలు వేల సంఖ్యలో వచ్చిరి. పరిసర ప్రాంతాములనుండి వచ్చిన పురుషులు, స్త్రీలు మరియు పిల్లలతో ఆ గ్రామము నిండి యున్నది. నేల ఈనినదా అనినట్లువుంది.

సాయిబాబా తమిళనాడుకు విజయము చేసినందునను, ఆయనను దర్శించు భాగ్యము కలిగినందువలనను, మాకు అందరికి మిక్కిలి సంతోషముగా వున్నది. సాయిబాబాను మిగుల ఉత్సాహముతో ఆహ్వానించిరి. వారు అందరిని ఆశీర్వదించిరి. రెండు రోజులు వుండిరి. భక్తులకు కొన్ని ఉపదేశములను యిచ్చిరి.

ఆ గ్రామమునకు సాయిబాబా వచ్చిన మొదటిరోజే సన్యసించిన నా పెదనాన్న బాబాతో యిలా విన్నవించారు. "బాబా, మీ ముందర కూర్చొని వున్న గవుండరు జాతికి చెందిన 15 యువకులు, యువతులు, నా సహోదరుని కుటుంబములోని వారు మీరు వారిలో ఒకరిని ఎన్నుకొని, మంత్రో పదేశము చేసి పెట్టవలెను.!! ఇలా చెబుతూ మా అందరిని బాబావద్దకు రమ్మని పిలిచారు. నేను పిసి పిల్లాడితో, అందరితో పాటు నిలబడియున్నాను. బాబా అందరిని వీక్షించారు. కాని నన్ను మాత్రము, బాబా ఆయన వద్దకు రమ్మని సైగ చేశారు. నేను నా పసి

బాలుని, వేలు విడిచిన నా సహోదరివద్ద వదలిపెట్టి, బాబా వద్దకు వెళ్లాను. బాబా మా పెదనాన్నతో ఈ ఒక్క వనిత, ఆధ్యాత్మిక మార్గమున ఉన్నత స్థితిని పొందుటకు అర్హురాలుయని పలికి గాయత్రి మంత్రమును (26) నాకు ఉపదేశించారు. బాబా నన్ను మరల మంత్రమును చెప్పమనిరి. నేను అలాగనే చేశాను.

మరుసటి రోజు నా పెదనాన్న ఆ గాయత్రి మంత్రమును తనకు చెప్పమనిరి. దానిని నేను దురదృష్టవశమున మరచిపోయానని జ్ఞాపకము రావడములేదుయని జవాబిచ్చితిని పెదనాన్న, నా అజాగ్రత్తకు నన్ను ఖండించి, మరల బాబావద్దకు పిలుచుకొని వెళ్లారు. వారు బాబాతో "ఈ వనిత, తన అజాగ్రత్తవలన మీరు ఉదేశించిన మంత్రమును మరచిపోయినది. అందువలన దయతో మరల ఒకసారి మీరు మంత్రమును ఈ బాలికకు వుపదేశించవలెను యని బాబాతో విన్నవించుకొనిరి.

బాబా కరుణతో నాకు మరల గాయత్రి మంత్రమును వుపదేశిచారు. మరచి పోకుండ వుండే విధముగా బాబాతన అమృత హస్తములతో, ఒక కాగితపు చీటిపైన గాయత్రి మంత్రమును తమిళములో వ్రాసి యిచ్చారు. మంత్రమును చక్కగా మననము చేయుమని ఆదేశించారు. నేను బడికి, చదువుకొనుటకు వెళ్లలేదు. అయినను నా తల్లి ఇంటిలోనే తమిళ అక్షరములను కూర్చి కూర్చి చదివి తమిళము చదువుటకు జ్ఞానము వచ్చినది.

ప్రతిరోజు యింటి పనులు చేయుటలోను నా చేతి బిడ్డను గమనించుటయందును, చాలా ప్రొద్దు గడిచిపోతుంది. అనతి కాలములో బాబా తమిళములో వ్రాసియిచ్చిన మంత్రపు పోయినది. ఇంటిని చీటి గురించి చూచినను ఆ చీటి దొరకలేదు. అందువలన నాకు చాలా బాధ కలిగినది. నా అజాగ్రత్తకు నన్ను నేనే నిందించుకొనుట తప్ప వేరేమి చేయగలను.

ఒక రాత్రి, బాబా నాకు కలలో కనిపించి, !!నీవు బియ్యము నిలువచేసి యుంచిన పెద్ద కుండలో ఆ కాగితము వున్నది చూడుము!! యని పలుకగానే నాకు మెలకువ కలిగినది. నేను ఆ పెద్ద కుండలో అలాగే వెతికినపుడు మంత్రముకాగితము దొరికెను అప్పటినుంచి, జాగ్రత్తగ ఆ మంత్రమును మననము చేయసాగాను. బాబానే నాకు ఆధ్యాత్మిక గురువని స్ఫురించినది. ఇక సాయిబాబాను నా ఆధ్యాత్మిక గురువని భావించి జీవితకాలమంతయు ఆయనపై భక్తితో ఆయన పాదారనిందమును జొచ్చుటయే నాజీవితాశయముయని, ధృడమైన లక్షము, నీ మనస్సులో వెళ్ళుకొన్నది.

### 3. సాయిబాబాను దర్శించుటకు నా షిర్డి ప్రయాణములు.

మొట్ట మొదటిసారి (ప్ర ప్రథమమున) షిర్డి సాయిబాబాను దర్శించినప్పటినుంచి, షిర్డి ఆయనను దర్శించవలెనను అతురత నా మనసులో వుండినది. నేను నా భర్త అనుమతి వేడుకొని, నన్ను షిర్డికి తీసుకొని వెళ్లమని చెప్పాను. అందులకు ఆయన మనవద్ద పళ్లువూడిన గేదె అమ్ముడు పోయినయెడల నాకు బాబా పై నమ్మకము కుదిరి నిన్ను షిర్డి పిలుచుకొని వెళ్లెదను అని చెప్పిరి.(చెప్పారు).

ముసలి గేదె 4 రోజులలోనే మంచిధరకు 55 రూ॥లకు అమ్ముడు పోయినది. నాభర్తకు బాబాపై నమ్మకము కుదిరి నన్ను షిర్డి తీసుకొని వెళ్లుటకు సమ్మతించారు. ఈ సంఘటన 1908 సం॥న జరిగెను. అప్పుడు నాకు వయస్సు 15 సం॥లు.

నా భర్త, నేను, నా కుమారుడు మణిరాజ్ మరియు వాడిని చూసుకొనుటకు పనిపిల్ల తిమ్మక్క మేము మా యింటికి సమీపాన వున్న ఊరికి టికెట్లుకొని రైలుబండి ఎక్కాము. రైలు రాయచూరు స్టేషనుకు చేరుకొనినది. నేను అచ్చట కిళ్ళీలు కొన్నాను. ఒక కిళ్ళీల్లుని పని పిల్ల తిమ్మక్కకు యిచ్చాను. కిళ్ళీలు పుల్లగా వుంది. బాగులేదని ఉమ్మివేసినది. ఆసమయమున పైన పడుకొనియున్న ఒక వ్యక్తి దిగివచ్చి ఒక (100) కిళ్ళీ

తమలపాకులు వక్కను యిచ్చి, నా చీరకొంగులో వుంచుకొమ్మని చెప్పారు. నా భర్త అనుమతితో వాటిని తీసుకొని నా చీరకొంగులో ముడివేసుకున్నాను. తరువాత షిరిడి చేరుకున్నాము. రైలులో జరిగిన ఘటనను అచ్చటి తోటి భక్తులతో చెప్పగా యిది బాబాగారు యిచ్చిన కానుకయె అని సంతోషించారు. ఆ ప్రసాదమును (తమలపాకులను) అందరికి పంచమన్నారు. వాటిని పంచగా మిగిలిన వాటిని 7 రోజుల వరకు జాగ్రత చేశాను. శిరిడికి వెళ్లిన మొదటిలోనే బాబా చూపిన ఈ నీలను చూచి నేను నా భర్త తిమ్మక్క మేము యెంతో ఆనందములో మునిగిపోయితిమి, మేము మీకు విడిగా వేరే చెప్పనక్కరలేదు.

నేను, నా భర్త , నాకుమారుడు మరియు పని పిల్ల తిమ్మక్క ద్వారకామాయిలో (మసీదు) సాయిబాబాను దర్శించుకొన్నాము. బాబా, దర్శించిన భక్తులను "అల్లా అచ్చా కరేగా" (భగవంతుడు మీకు మేలు చేయును) అని ఆశీర్వదించారు. కాని బాబా నాతో తమిళంలోనే పలికారు. ఆయన పలికిన రెండు మాటలు "నల్లాయిరు" అనునదే.

బాబా నాతో ఎప్పుడూ మాటలాడినను, ఇప్పుడు కూడ సూక్ష్మశరరముతో మాటలాడునప్పుడు, తమిళంలోనే పలుకుతారు. ఎందుకనగా మాతృభాషయగు తమిళమే నాకు అర్ధమగును.

మశీదు (ద్వారకమాయి) సమీపముననే మాకు గది దొరికినది. మేమొ ఐదు లేక ఆరు రోజులు నివశించాము. ఆ గది సౌకర్యముగాలేదు.

1908 సం॥న నేను మొదటిసారిగా షిర్డి వెళ్ళాను. అచ్చట నేను గడిపిన కొద్ది రోజులలోనే సాయిబాబా యొక్క అద్భుత లీలను చూసే భాగ్యము కలిగినది. ఆయన చుట్టూరా ఎప్పుడూ జన సమూహమే యుండునది. సాయిబాబా నిరాడంబరులుగా గంభీరముగ ఆసీనులై యుండువారు. ఆయన పొడవు సుమారు 6 అడుగులు. ఆయన ఆజానుభావు. అన్ని సాముద్రిక లక్షణములను పొందియుండిరి. మంచి ఎరుపు వన్నె శరీరము, దీర్ఘనాసిక విరిసిన నాసికపుటములు కలిగియుండిరి.

ఆయన శరీరము స్థూలము లేక సన్నము అని చెప్పవలవికాదు. బాబా కనుపాపలు నీలిరంగు కలిగి యుండెడివి. ఆయన చూపులు వాడిగను ప్రకాశముగా వుండెడివి. ఎవరును సూటిగ వీలుకానిదిగా తేక్షణముగ ఆయన చూపులు ఉండెడివి. పిల్లి లేక పులి కన్నుల వలె జ్వలించుచుండెను. నా పావన గురువు తేజస్సు మరియు మనోహర రూపము నన్ను ఆకట్టుకొనెను. సాక్షాత్తు భగవంతుడే, మానవరూపమున భువిపైకి దగివచ్చి నట్లు సాయుబాబాను చూచినపుడు నాకు అనుభవము కలిగినది.

తన భక్తుల కొరకు వంటవేయుట బాబాకు చాలా ప్రీతికరము. నేను తొలిసారి షిర్డి వెళ్ళినపుడు, పెద్ద వంటపాత్రలో వేడిలో ఉడుకుచున్న అంబలిని (జోన్న పిండిని నీళ్లలో ఉడక బెట్టుట) చూశాను. బాబా తన కఫనిని పైకెత్తి చేతిని నిర్భయముగ మరుగుతున్న దేకిసాలో పెట్టి కలుపుచుండిరి. ఈ దివ్యమగు అద్భుతమైన దృశ్యమును, నేను నా కుటుంబము మరియు యితర భక్తులు, అందరము చూశాము. మాలో, బాబా దివ్యనామ స్మరణము ధ్వనించుచుండెను. వండిన ఆహారమును మాకు వినియోగించారు. ఆ ఆహారము తక్కిన జీవరాశు ల అందరికికూడా వెళ్లి చేరినవి.

షిర్డి నుంచి మా వూరికి చేరుకున్నాము. కొద్ది రోజులకు, ఒక వార్తా పత్రికలో నా భర్త ఒక ప్రకటనను చూశారు. అది బెంగుళూరులో టి.ఆర్. మిల్లు అనబడు ఒక మిల్లులో సూపర్‌వైజర్ పదవికి సంబంధించినది. ఆ పదవికి నాభర్త అర్జీ చేయగా బాబా కృపతో ఆ ఉద్యోగము దొరికినది. చివరకు మేమందరము బెంగళూరులో చామరాజ్‌పేటలో జీవింపసాగాము.

ప్రతి సంవంత్సరము నేను షిరిడికి, 3/4 సార్లు వెళ్లేదానిని. ఇది నా భర్తకు యిష్టము లేకుండెను. కాని నా మనోనిశ్చయము బాబాపై ధృఢ నమ్మకము, ఆయనకు నాషిరిడి యాత్రలకు అడ్డుచెప్పుటకు వీలు

కాకుండెను. నాకు బాబా సద్గురువు, భగవంతుని అవతారము, వేరె దైవములను కొలవ వలసిన అవసరములేదు. మరియు ఎప్పుడెప్పుడు నా మనస్సునందు బాబాను చూడవలెనను ఆకాంక్ష కలుగుతుందో, అప్పుడంతయు నేను షిరిడికి వెళ్లి వచ్చుటకు యిష్టపడెదను అని నేను నా భర్తతో విన్నవించుకొను దానిని.

అందువలన నాభర్తకు అయిష్టమయినను, నేను స్వయముగా షిరిడికి వెళ్లి వచ్చుచుంటిని. షిర్డిలో జరుగు అద్భుతములను , చూచుటలోను (వీక్షించుటలోను), బాబా కృపా వర్షపు జల్లులను అనుభవించుటలో లీనమై షిరిడిలోనే కొద్ది రోజులు అప్పుడప్పుడు వుండిపోయాను. నా సంసార బంధము సన్నగిల్లి పోయినది.

అనేక పర్యాయములు షిరిడి వెళ్లి రాసాగాను బాబా నన్ను సొంత కూతురివలె చూసుకొనిరి. (చూసుకున్నారు) కొన్ని సంవత్సరములలో ఆయన లీలలను నేను మాత్రమే సాక్షిగా ఛూశాను. అందులో ఖండయోగము ఒకటి.

బాబా జీవితకాలమున ముఖ్యముగ 1906 – 1918 సం॥ వరకు నేను పలుమారులు షిరిడికి వెళ్లి బాబాను దర్శించియున్నాను. ఆ సమయములో బాబా అనేక లీలలను ప్రదర్శించారు. వీటిలో నేను సంబంధమైన వాటిని చెప్పెదను. ఆ లీలలు సంభవించునప్పుడెల్ల నేను మైమరచిపోలేను.

**1. ద్వారకామాయి**

షిరిడి, లో మసీదునందు బాబా మధురా పట్టణమునకు చెందిన బసప్ప మరియు వీరభద్రప్ప కథలను, భక్తులకు చెప్పారు. వారిరువురు పూర్వజమ్మమున పరమ విరోధులుగా వుండిరి. వీరి మరుజన్మమున నల్లపాముగాను, కప్పగాను జన్మించిరి. ఈ కథమూలముగా బాబా భక్తులకు వుపదేశించిన నీతి – ప్రతి యొక్కరు గత జన్మలో చేసినదానిని కర్మముల ఫలములను మరుసటి జన్మలో అనుభవించియే తీరవలెను. పేరాశ, దురాలోచనలు గలవారు అధిక పాపములను చేయుదురు అది వారిని హీన స్థితికి తెచ్చును. బాబా ఒక బాటసారితో సంభాషించునపుడు, ఒక కప్పయొక్క బెక బెక మనుటను విని, ఆ బాటసారితో బాబా ఆ కప్ప మరియు దానిని మ్రింగుటకు సిద్ధముగ వున్న పాము, వారి గతజన్మ పాపముల వలన పాముగాను, కప్ప గాను జన్మించారని ఈ కథను బాబా చెప్పునపుడు నేను వారి దగ్గర వున్నాను.

**2. బాబా ఖండయోగ అద్భుతము**

1915 సం॥న ఎప్పటివలె నేను బాబా దర్శనమునకై షిరిడి వెళ్లాను అప్పుడు నాకు వయస్సు 23 లేక 24 సం॥లు వుంటుది. నేను ద్వారకమాయికి సమీపమున ఒక గది అద్దెకు తీసుకున్నాను. ఆ రోజు రాత్రి నేను చూచిన దృశ్యము చాలా భయంకరమైనది. నడి రాత్రి 1–30 గం॥లకు నేను బయలు ప్రదేశమునకు వెళ్లవలసి వచ్చెను. ద్వారకమాయిని దాటియే, వెళ్ళనేను అలా వెళ్ళుతుండగా ఆ చీకటిలో నా కాలికి చెక్క కర్ర తగిలినది. తీసి చూడగా ఖండింపబడిన మనుజుని కాలి భాగముగ వుండెను. భయకంపితురాలైన నేను దానిని కిందకు పడవేశాను. మరల 5/6 అడుగుల దూరము నడచిన తరువాత మరల మనుష శరీరములోని పూర్తి చేయి భాగము కనుగొనబడినది. మరల 7/8 అడుగుల దూరము నడచిన తరువాత మషుని పూర్తి కాలు కనబడినది. నాకు ముచ్చెమటలు పోసాయి. హృదయము కొట్టుకొనెను నేను వెంటనే గదికి వెళ్లి తలుపు గడియవేసుకొని పడుకున్నాను. నా మనసులో ఈ విధమైన ఆలోచనలు లేవ సాగెను. అనగా సాయిబాబాను యెవరో ఖూనీచేసి ఆ అవయములను విడివిడిగా పడవేసి ఉన్నారు. ఉదయమున పోలీసులు వచ్చెదరు. షిరిడియే అలజడి చెందును. ఇలా ఆలోచనలు నాలో మెదలగా నాకు నిదుర రాలేదు. నేను రాత్రియంతయూ మౌనముగా దు:ఖించుచునే మేలుకొని యుంటిని. తెల్లవారు జామున సుమారు 5 గం॥లకు కోడి కూసెను. నేను ధైర్యము మెల్లగా పుంజుకొని లేచాను. కిటికీని సగము తెరచుకొని ద్వారకామాయి మసీదు వైపు చూచాను. ఏమీ ఆశ్చర్యము! అచ్చట మసీదు బయట ప్రాంగణమున సాయిబాబా మౌనముగా

చిలుము పీల్చుచున్నారు. నేను వెంటనే మసీదుకి పరుగెత్తాను. నా గొంతుక బిగుసుని పోగా మెల్లగా నేను రాత్రి చూసిన దృష్యమును వివరింపసాగాను.

కాని బాబా సావధానముగ నాతో యిలా చెప్పారు – "నేను నిన్నటి రాత్రి ఖండయోగము చేయుచుంటిని. అలాగు ఎప్పుడైన చేయువాడను, అలా చేయునపుడు శరీర అవయవములు వేరువేరుగా విడిపోవును. శరీరమున పూర్తిగ ప్రాణమువుండదు. అయినను నా ఆత్మ వీధిలో, చీకటిలో నడయాడను. నా శరీర అవయములు, నీ కాలికి తగులుటను, చూచుచుండినది. ఆ స్థితిలో నేను నీతో పలుకజాలను. ఏలయన ఖండింపబడిన అవయములలో పూర్తి ప్రాణముండదు. నా ఆత్మ మాత్రమే నిన్ను మౌనముగా గమనించుచున్నది. అంత మాత్రమే దానికి వీలగును. నీకు ధైర్యము నిచ్చుటకుగాని, నావునికిని, నీకు స్ఫురింపజేయుట గాని వీలుకాలేదు. నేను ఏదైనను చేసి వుండిన యెడల, ఆ చీకటిలో నీకు యింకను భీతి కలిగి యుండెను. "మరల బాబా" కావలసినచో, నీకు యీ ఖండయోగమును శీఘ్రముగ నేర్పెదను" అని చెప్పిరి(చెప్పారు).

నాకు ఈ విధమైన అభ్యాసములు, యిష్టము లేదని జవాబిచ్చాను. నాకు తెలిసినమేరకు బాబా యితరభక్తులకు, యోగ ప్రక్రియలు నేర్పెదనని చెప్పినట్లు తెలియలేదు.

ఒక సారి బాబా ధౌతియోగము చేయుటను నేను కనులార చూచితిని. అనగా 20అడుగుల పొడవుగల గుడ్డను నోటిద్వారా మ్రింగి, మరల దానిని వెలుపలికి తీయుట. దీని ద్వారా తన ప్రేగులను శుభ్రపరచుకొనుట. దీనిని బాబా మసీదుకి బయట వున్న ఒక బావి వద్ద చేయుచుండిరి.

కొన్ని సమయములందు శిరిడి గ్రామమునకు బయటవున్న ఒక బావి వద్దకు, నన్ను పిలుచుకొని వెళ్లిడివారు. అచ్చట బాబా అమానుషమైన ఒక ప్రత్యేక యోగక్రియ చేసెడివారు.

అదియేమనగా, తన యొక్క శరీరములోని అవయములను (ప్రేగులతో సహా) అన్నింటిని నోటిద్వారా వెలుపలికిదీసి, వాటిని బావినీటిలో తడిపి, బావి గోడలపైన ఎండబెట్టువారు. వీటిని పక్షుల బారి నుండి కాపాడు బాధ్యతను నాపై వుంచెడివారు. ఎందులకు, అనగా నేను వారి (బాబా) శిష్యురాలినిగదా! తన ప్రేగులు ఎండుటను, నేను కాపలాకాయుటను, చూచుచు, బాబా గోడ దగ్గర కూర్చోనువారు.

ఒక సారి, నేను యిలా బాబా ప్రేగులను ఆరబెట్టినపుడు, కాపలా కాచునప్పుడు, ఒక గ్రద్ద ఆకశమున ఎగురుచు, ఈ ప్రేగులపైననే, తదోకముగా చూడసాగినది. నేను బాబాతో గ్రద్ద మీ ప్రేగులను తీసుకొని వెళ్లకుండ, మీరు వీటిని వెంటనే మ్రింగి వేయమని చెప్పాను. దానికి బాబా "నీవు విచారపడవలసిన అవసరములేదు. అలా గ్రద్ద తీసుకొని వెల్లినను, వేరొకటి తయారు చేసుకొనవచ్చును" అని చెప్పారు. కాని దానికి అవసరము రాలేదు. ఎందుకనగ బాబా అంతలోపల ఎండబెట్టిన ప్రేగులను తీసి, తానే మ్రింగి, కడుపులోనికి వదలిపెట్టారు.

బాబా, ప్రమిధలను నీటితోనింపి దీపములు వెలిగించినపుడు, అవి జగత్‌జ్యోతిగా వెలుగునపుడు, నేను నా కళ్ళార చూచాను. అచ్చట నేను నా యుక్త వయస్సులో చాలా సంవత్సరాలు షిర్డి యాత్రలు చేయునపుడు, అచ్చట చూచిన అధుభ్బుతములలో పైన పేర్కొనినవి కొన్ని మాత్రమే, ఇది యిప్పటికి మీకు చాలని అనుకుంటాను.

నా సద్గురువు బాబా దర్శనానికి జనులు బాహు దూరపు ప్రాంతములనుండి వచ్చి పోవుట నేను చూసాను. వారు ద్వారకామాయిలో బాబాను దర్శించెడివారు.

బాబా తనను దర్శించుటకు వచ్చు వారు వద్ద దక్షిణ కోరుచుండిరి. (అడుగుచుండిరి) కాని వచ్చిన వారందరి దగ్గర దక్షిణ అడగలేదు. ప్రతి రోజు వసూలయిన దక్షిణ పై కమును బాబా తన దగ్గర

వుంచుకొనలేదు. ఆ పైకమును మరుసటిరోజు లోపల, జనులందరికి పంచిపెట్టువారు. ఆ రోజులలో షిర్డిలో నివసించిన కొందరికి, దక్షిణలో వసూలైన పైకములో కొంత నిర్ణీతమైనభాగము,లభించెను. వారిలో పెక్కుమంది బాబాకు అంకిత భక్తులు. బాబా తాను సశీరులుగ వున్నప్పుడు తన తుదిశ్వాసవరకు భిక్షమడిగిన లక్ష్మీబాయికి 9 వెండి నాణెములును తాను భౌతిక శరీరమును వీడుటకు కొద్ది గంటల పూర్వము కానుకగా యిచ్చారను సంగతి నేను విన్నాను. ఇది మీకు కూడ తెలిసివుంటుంది. బాబా శిరిడిలో 1918 సంIIము అక్టోబరు నెల 15వ తారీకున సమాధి చెందారు. ఆ రోజు, విజయదశమి మంగళవారము, మధ్యాహ్నము 2-30 గంIIలు.

బాబా తమభక్తులపై ఎనలేని కరుణ మరియు ప్రేమను గొన్నవారు. తనను సద్గురువుగా భావించి జీవించి వచ్చినవారు. తన భక్తులైన అనేక మందికి, జనన మరణములనుండి, బంధ విముక్తిని గావించి, సద్గతిని అనుగ్రహించారు.

వారి యొక్క పూర్వజన్మ వివరములన్నియు ఆయనకు తెలియును. కొన్ని సమయములందు భక్తులపై కోపగించుకొనుటయు, వారిని తిట్టుటయు సహజముగ జరుగుచుండెడిది. కారణము వారికే (బాబాకే) తెలియును. కారణములు మనము అర్థముచేసుకొనుటకు వీలుకాదు. ఉన్నత స్థితిని కలిగియుండు, ఆధ్యాత్మిక జ్ఞానమును సులభశైలిలో అనుగ్రహించారు. దాని కొరకు కొందరి జీవిత సంఘటనలనే ఉదహరిచారు.

తాను చెప్ప వలసిన సూత్రములను/సిద్ధాంతాలను విశదీకరించి, వినువారల జీవితములలో జరిగిన నిజ సంఘటనలను ఎత్తిచూపారు. కొన్ని సమయములలో నీతి కథలను భోధించెడివారు. వీరు కొన్ని సంధర్భములలో గతజన్మలలో జరిగిన సంఘటనలను, వారలకు ఈ జన్మలో అమరిన జీవితము, ఆ జీవితములో జరుగు సంఘటనలు వీటికి నడుమ వున్న, ఆపుటకు వీలుకాని బాంధవ్యము, వీటిని కూడ ఎత్తి చూపువారు. బాబా తన వద్దకు వచ్చిన వారల యందరి గతించిన కాలములంతయు బాబాకు చక్కగ తెలిసియుండెడిది. బాబా శక్తిశాలురు పరమాత్మ వారి జీవితము నిరాడంబరమైనది శ్రేష్ఠమైనది, గొప్ప ఉన్నత స్థాయిని పొందినది. తన దరిచేరిన వారందరికి, వారి ఆధ్యాత్మిక ఉన్నతి పెంపొందుటకు తగినరీతిని, తన ఆశీర్వాదమును, అనుగ్రహమును, ఇచ్చిరి. బాబా మహిమ, ఆయన గావించిన అద్భుతలీలలు, వారి బోధనలు, తనను నమ్మిన భక్తులపై వారు కురిపించిన అనుగ్రహ వర్షము వీటినంతటిని చెప్పనలవిగాదు.

## 5.బాబా నన్ను కుటుంబ బంధము నుండి విడదీసి పూర్తిగ ఆయన వద్దకు చేరదీసిన విధము.

నాకు బాబావద్ద కలిగిన మొదటి సమావేశములోనే ఆయన వద్దనుంచి గాయత్రి మంత్రోపదేశమును పొందు భాగ్యము కలిగినది. ఇది 1906 సంIIమున జరిగెను. అప్పుడు నాకు వయస్సు 15 సంIIలు. ఆ నాటినుంచి నామస్మరణలో (ఓం సాయిరాం, ఓం సాయిరాం యని యెడతెగని మననముతో) పూర్తిగ నిమగ్నురాలయ్యాను. మరియు అప్పుడప్పుడు షిర్డి ప్రయాణము చేసుకొని అచ్చటనే చాలారోజులు గడపుట ప్రారంభించాను. దీని ఫలితముగ కుటుంబ బాధ్యతయందు మరియు దాంపత్య సంబంధము నందు ఆసక్తి సన్నగిల్లినది. ప్రారంభమున, నా భర్త నానడవడికలో మార్పును లక్ష్య పెట్టలేదు. కాని రోజులు గడిచినకొలది నా భర్త విసుగు చెంది వేరొక వివాహము చేసుకొనెను. చివరికు నన్ను త్రోసిపుచ్చారు. నేను, నా కుమారుడు నా తల్లి దండ్రుల వద్ద నివసించసాగాము. నా కుమారునికి తగిన వయస్సులో పోలీసు శాఖలో సబ్-ఇన్స్పెక్టరు, ఉద్యోగము దొరికెను. అతనికి వివాహము జరిగినది. ఒక రోజు నాకుమారుడు, అతని భార్య మోటారు సైకిలులో కొయంబత్తూరుకు వెళ్లినపుడు ప్రమాదములో యిరువురు మరణించిరి. ఈ సంఘటన నన్ను దు:ఖసముద్రంలో ముంచివేసినది. శోకములో ముంచివేసెను. నాకు ఐహిక భాంధవ్యము పూర్తిగ త్రుంచబడినది. నా తల్లిదండ్రులకు యిది తీరని మనఃక్లేశము కలిగించెను.

నా భర్త, నన్ను వదిలివైచిన తరువాత నా తండ్రి, నన్ను షిర్డి బాబాను దర్శించు నిమిత్తము, షిర్డికి తీసుకొని వెళ్లారు. బాబా నన్ను ఆశీర్వదించడమే కాక, ఆయన భక్తుడు నిర్మించిన ఒక వసతి గృహమునందు, వసియింపమన్నారు. అచ్చట తన(బాబా) నామస్మరణతో కొద్దికాలము గడపమని ఆదేశించారు. అప్పుడు ద్వారకామయికి వెళ్లి, పలుమారులు, ఆయనను దర్శించాను.

బాబా నన్ను తన శిష్యురాలిగ పరిగణించారు. చాలా నెలలు షిరిడిలోనే వసియించి, ఆయన సన్నిధిలో జరిగిన అనేక అద్భుతములను, చూచి అనుభవించుటకు తగినట్లుగా, ఆయన ఆశీర్వాదము దొరికినది. వాటిలో కొన్నింటిని మీకు యిదివరకే నేను చెప్పియున్నాను.

బాబా నాతో ఎప్పుడు మాట్లాడినను నాకు తెలిసిన ఒకటి మాతృభాష, తమిళంలోనే మాటాడేవారు. బాబా సంస్కృతము, అరబ్బి, ఉర్దు, హింది, మరాఠి వీటిలో ప్రావీణ్యము కలిగియుండిరి.

## 6. బెంగళూరులో నివసించమని బాబా వద్ద నుంచి ఉత్తరువు.

శ్రీ షిరిడి బాబా శివుని అవతారము మరియు దత్తాత్రేయుని అవతారము. 1917 సం॥న బాబా నాకు శివమ్మతాయియని నామమిడిరి. (పరమేశ్వరుని తల్లియను అర్థము స్ఫురించునట్లు) మరియు యిలా చెప్పారు.

"ఈ రోజు నుంచి నీవు షివమ్మాతాయి యను పేరుతో పిలువబడతావు. కర్ణాటకకు ప్రధాన నగరమగు బెంగళూరుకు వెళ్లుము. నీకు నా ఆశీర్వాదములు.

నా పేరుతో అచ్చట నీవు వొక ఆశ్రమమును ఏర్పరచెదవు "అల్లామాలిక్" యని ఆజ్ఞను కూడ ఆయన జారిచేశారు.

నా గురువు గారి ఆజ్ఞననుసరించి నేను షిరిడి నుండి బెంగళూరు పయనమయ్యాను. నాకు ఆ సమయమున బెంగళూరులో యెవరిని తెలియదు. నివసించుటకు స్థలము లేదు. నేను చాలా సంవత్సరాలు భిక్ష చేసుకొని, సదా సర్వకాలములయందు నాగురువు నామస్మరణతో జీవింతమును గడుపుచు వచ్చాను.

## 1944 సంవత్సరము (సుమారు 48 సం॥లకు పూర్వము)

శ్రీ నారాయణరెడ్డి యను పుణ్యవంతుడు తన దగ్గర మిగిలియున్న ఈ స్థలమును నాకు యిచ్చారు. ఇచ్చటనే అనగా, బెంగళూరులో మడివాళా ప్రాంతమున, రూబెన్ అగ్రహారమున సాయిబాబా ఆశ్రమము నిర్వహించబడుచున్నది. శ్రీ నారాయణరెడ్డి,ఈ స్థలమును, ఆశ్రమమునకు విరాళముగ కేటాయించినపుడు, నగరమునుండి ఒకమారు మూల ప్రాంతముగ వుండెడిది. ఈ స్థలము నుండే నేను 12సం॥లు కఠిన తపస్సు చేశాను. అన్న ఆహారములు లేక, అన్ని సంవత్సరములు, ఒక స్థలమున ఆసీనురాలై తపమాచరించాను. నేల నుండి శిరస్సు వరకు పూర్తిగ చెదలు పుట్టలు నన్ను కప్పి వేసినది. తరువాతి కాలమున ఒక నాగుపాము నా జటాజూటముపై అమరివుండినది. కాని నా తపోస్థి యందు దానిని గుర్తింపలేదు. బెంగళూరు నగరమునుంచి అసంఖ్యాకులైన భక్తులు ఆ స్థలమునందు కూడిరి. అందరు సాయి నామమును ఉచ్చరించారు. నా జటాజూటములో అమరిన నాగుపామును చూచి విస్మయముచెందారు. ఆ నాగుపామును చమత్కారముగ తీసి వేశారు. నేను 12 సం॥లుగ చేయుచున్న తపస్సును వీడమనిరి. వారు కోరిన విధముగ తపస్సును చాలించి, పళ్లరసమును సేవించి, తపస్సును తాలించుకొన్నాను. ఆ రోజు మొదలుకొని, బాబా మహిమను

విస్తరింపజేయుటయందు, ఆయన సుభాషితములను నలుదిశలకు వ్యాప్తింపచేయుట యందు, మానవకులమునకు, సేవ చేయుటయందు నేను పూనుకొన్నాను.

ఇదే స్థలమున తూరిము భాగమున సాయిబాబా పోరుతో ప్రాథమిక పాఠశాలను ప్రారంభించాను. తరువాత సంవత్సరము, యిది ఉన్నత పాఠశాలగ హెచ్చు స్థాయికి పెరిగినది. నేను ఈ పాఠశాలలో పఠియించు పిల్లలను, విధ్యను భోధించు ఉపాధ్యాయులను, కని పెట్టుకొని యుంటాను. వీరు నన్ను ప్రీతితో చూచెదరు. మరియు నాపై గౌరవముగ ప్రీతితో వుండు వీరు నాకు బంధువులని చెప్పవచ్చును.

షిరిడి బాబా భక్తులు అనేక మంది నన్ను చూచుటకు పలుమారులు వచ్చుచుండిరి. నా తండ్రి వైపు బంధువులు చాలా మంది నన్ను చూచుటకు వచ్చుచుండిరి. వారందరు నాపై మర్యాద మరియు గౌరవము చూపెడివారు. వీరిలో చాలా మంది ఆర్థిక వసతి గలవారు. వీరిలో పెక్కుమంది నేను వారితో నే, నివసింపవచ్చునని మర్యాదగ నన్ను వేడుకొనేవారు. కాని నాకు నా గురువు యొక్క దైవిక సంపత్తి క్రింద ఆయన అపరిమితమైన అనుగ్రహ వర్షముతో నిండిన ఈ ఆశ్రమములోనే నివసించుట అమితానందముగ వున్నట్టి. ఇచ్చటికి వచ్చు కొందరు నాపై గల గొప్ప ప్రీతియు మరియు భక్తి కారణముల వలన పండ్లు పైకము నాకు సమర్పించుటకు, తీసుకొని వచ్చెదరు. ఆవిధముగ తీసుకొని రాబడిన ఫలములు భక్షణములు, యిచ్చటికి వచ్చు బాబా భక్తులకు ప్రసాదముగ వినియోగింపబడును. డబ్బులను ఒక సంచిలో వుంచుకొని ఆశ్రమ ఖర్చులకు వుపయోగించుకొనెదను.

## 7. బాబా నా జీవిత నౌకకు సరంగు/నావికుడు

నాకు యిప్పుడు 102 సం॥లు ఇచ్చట వున్న షిరిడి సాయి మందిరము ఖాళీ భూగర్భ ప్రాంతమన నా సమాధి స్థలము ఏర్పరచి యున్నారు. నేను లేక నా గురువు ఏ రోజు నిర్ణయము తీసుకొనెదమో, ఆరోజు నా శరీరము దాని లోపల ప్రవేశించును. సిద్ధముగా వుంచబడిన రాతి పలకలో ప్రవేశద్వారమును మూసి వేయుదురు. నా సమాధి ఆ మేరకు సిద్ధముగ వున్నది. నేను నా 15వ సం॥న అనగా 1906 సం॥న మొదటి సారిగ బాబాను దర్శించినప్పటి నుంచి 80 సం॥లు గడచిపోయినవి. ఆయనను దర్శించిన మొదటిసారి నుంచే నా మనస్సు, ఆత్మ, ఆయనలో లీనమైపోయినవి. ఆయన 1918 సం॥న మహాసమాధి అయిన పిదప కూడ ఆయన, రక్షణ, సహాయము, కరుణ, నన్ను మంచి దారి నడుపుట, అన్నియు లభించుచునే ఉండినవి. నిజముగ సాయిబాబాయే నా జీవిత సరంగు, నా జీవిత నౌక తెడ్లు బాబా హస్తములలోనే వుండివున్నాయి. నా యొక్క ప్రతి శ్వాస ఆయన కృపా కటాక్షముల వలననే సాగుచున్నవి.

నా గురువగు సాయిబాబా స్థూలశరీరమున వున్నప్పుడు నేను ఆయనతో గడిచిన మధుర వేళలను, తియ్యటి ప్రొద్దులు వారు తనను దరిజేసిన మనుషుల శ్రేయస్సు కొరకు, రక్షణ కొరకు చూపిన అద్భుతములను నెమరు వేసుకొనుచు నా జీవిత కాలమును ఈ రోజు వరకు గడుపుచున్నాను. ఆయన తన స్థూల శరీరమును వదలి పెట్టినప్పటికిని తన సూక్ష్మశరీరముతో నాతో పలుకుతారు. చక్కని తమిళములో పలుకుతారు.

అప్పుడప్పుడు ఆయన సూక్ష్మరూపములో షిరిడిలో యెలా సంచరించాలో అదే విధముగ స్థూల రూపములో నాకు కనబడుతారు. నాతో సంభాషించుతారు. నన్ను చక్కని మార్గమున నడిపించుచున్నారు. అవసరమయినపుడు హెచ్చరించుతారు. ఏదేని సమాచారములను వారు నాతో చెప్పుతారు.

కొన్ని సంవత్సరాలకు పూర్వము మనము యిప్పుడు కూర్చునియున్న స్థలమునకు ఉత్తరమున వుండు వేపచెట్టు క్రింద నేను ఆసీనురాలైయున్నాను. ఆ సమయమున చాలా పొడవైన సర్పము ఒకటి ఒకరోజు చెట్టు కొమ్మ పై నుంచి దిగి, క్రింద కూర్చొని నా జటాముడిని స్పర్శించుటకు ప్రయత్నించుచుండెను.

దీనిని గమనించుచుండిన ఒక పని పిల్ల కేకలు వేసి పాము ప్రాకుచున్న కొమ్మను పైకి ఎత్తగ పాము, దానికిపైన వున్న కొమ్మ యెక్కి ప్రాకిపోయినది. ఈ సంఘటన జరిగిన కొద్ది రోజుల తరువాత ఒకరోజు నా ముందర సూక్ష్మరూపములో సాయి ప్రత్యక్షమై నాకు హెచ్చరిక చేశారు.

"షివమ్మతాయి" నీవు వేపచెట్టును (మందిరము, నారాయణన్ రెడ్డి గారి సమాధి వున్న స్థలము) దాటి, వుత్తరము వైపు ద్వారమును దాటి వెళ్లకు, నా అనుమతితో తూర్పు దిశలో వుండు ముఖద్వారము ద్వారానే వెళ్లి రావలెను." అని ఉత్తరువును జారీ చేశారు. ఇప్పుడు కూడ, ఎప్పుడైనను, ఆశ్రమమును వదలి బయటవెళ్ళి తిరిగి వచ్చినను, నా దేహ ఆరోగ్యము బాధింపబడుటను గుర్తించాను. అనగా ఆశ్రమమును వదలి బయటకు వెళ్లి తిరిగి వచ్చిన యెడల జలుబు, జ్వరము, దగ్గు వీటిలో యేదో వొకటి తలయెత్తెడిది. కనుక ఈ వృద్ధ్యాపములో ఆశ్రమమును వదిలి బయటకి వెళ్లి వచ్చుటను ఉపసంహరించుకొన్నాను. ఆరోజు అందరి కళ్లకు కనిపించిన పాము తరువాత ఆశ్రమములో ఎక్కడను కనబడలేదు.

కర్ణాటకలో నివశించు (శ్రీ షిరిడి సాయి) బాబా యొక్క, వేల కొది సం॥లువున్న భక్తులందరికిని అనేక సంవత్సరములుగ నన్ను తెలియును.

కర్ణాటకలో సాయిబాబా నూతన ఆలయ ఆవిష్కరణకు సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠకు, ఎచ్చటనైనను నామసప్తాహము జరుపవలెనని నిర్ణయించినను, బెంగళూరులో లేక సమీపమున వున్న యేదైన ప్రాంతమున సాయిభజన జరుపుటకు, భక్తులు వచ్చి నన్ను పిలుచుకొని వెళ్లి నన్నే ప్రారంభము చేయమని విన్నవించుకొనెదరు. బెంగళూరుకు చెందిన సాయి భక్తులు ఒకరు సమీప కాలమున షిరిడి నుంచి పాదుకలను తీసుకొని వచ్చి బెంగళూరులో ప్రతిష్ఠచేశారు. దాని ననుసరించి జూలై 23 నుండి 26వ తారీఖు వరకు అఖండ సాయినామ సప్తహం జరిపారు. ఆ వుత్సవమునకు నన్ను పిలుచుకొని పోయి ప్రారంభోత్సవము చేయమని ఆహ్వానించారు. నేను కూడా ఆఖండ సాయినామ పారాయణలో పరిపూర్ణ ఆనందముతో పాల్గొన్నాను. పమీప కాలమున సాయి భక్తులు చాలా అధిక సంఖ్యలో రాసాగారు. వారు సాయి నామస్మరణను తమ హృదయములలో పదిలపరిచారు. వారు అంత మాత్రమే చేసెడివారు. కాని దీనికి ప్రతిఫలముగ వారికి సాయి వద్ద నుంచి తమ జీవితములో సాటి లేని దైవికానందము సంతృప్తి, మనశ్శాంతి, అన్నియు లభించెడివి.

ఈ ఆశ్రమమునందు, షిరిడి సాయిబాబా మందిరములను రెండింటిని, స్థాపించాను. వాటిలో సాయిబాబా నుంచునివున్నట్లు ఒక విగ్రహము, ఆసీనులై యున్నట్లు వున్న చిత్రరూపములు, స్థాపింపబడినవి. కొన్ని సంవత్సరములకు పూర్వము బాబా నాకు స్వప్నమున కనిపించి. "షివమ్మా! నా కొరకు నీవు నిర్మించిన మందిరముకాని, తక్కిన వారు నిర్మించిన మందిరముకాని, అన్ని మందిరములలోను నాయొక్క నిలబడిన రూపము, ఆసీనుడైవున్న రూపము కానబడుచున్నవి. కాని నిజరూపము నీకు తెలియును. శిరిడిలో సశరీరుడుగ వున్నప్పుడు, నా ప్రకృతి సహజమైన రూపము యెలా వుండినది నీకు తెలియును. చేతిలో ఒక రేకు డబ్బాతో ప్రతిదినము షిరిడి గ్రామ వాసుల వద్ద భిక్షగైకొను సామాన్య ఫకీరు కదా నేను? అది ప్రతిఫలించు విధముగ పాలరాతిలో ఒక శిలను రూపొందించి యికపై నీవు నిర్మించు మందిరములో స్థాపించు" యను ఆదేశమునుయిచ్చారు.

ఈ సప్నానుభవము వలన నా శరీరము గగుర్పాటు చెందినది. వెంటనే నేను రాజస్థాన్ నుంచి ఒక పాల రాతి శిల్పిని రప్పించి, బాబా ఫకీరు రూపములో వున్న ఒక శిలను రూపొందించాను ఆ విగ్రహమును నా మూడవ మందీరమున ప్రతిష్ఠించాను. ఆ మందీరములోనే ఒక విద్యా తరగతికి ఏర్పాటు చేశాను.

కొన్ని సమయములందు సాయి భక్తులు తమ జీవితములలో ముఖ్య ప్రశ్నలు తీరుటకై నా దైవిక ఆలోచనను సహాయముకోరి తీవ్ర నమ్మకముతో నా వద్దకు వచ్చెడివారు. ఆ సమయములందు. నేను షిరిడి

బాబాను ధ్యానించి వారలను బాబా ఆశ్వీదముతో దైవిక వాక్కును బిసగెదను. ఆ సమయములందు లఘు ప్రాణాయామ అభ్యసము మూలమున అనగా ఒక నాసిక ద్వారమును బంధించి, యింకొక నాసిక ద్వారము ద్వారా లోపలికి బాగుగ శ్వాసను పీల్చి షిరిడి బాబాతో సూక్ష్మబంధమును ఏర్పరుచుకొని ఆయన ఆశీస్సులతో దైవిక వాక్కు చెప్పదను. ప్రశ్నలకు సమాధానములు సూటిగా బాబావద్ద నుంచి వచ్చును. కాని దీనిని నేను ఎప్పుడు కావలెనో యెవరికి కావలెనో ఎన్ని సార్లు కావలెనో అని చేయినది లేదు. ఈ విధముగ ప్రశ్నలకు జవాబు చెప్పునది, ఒక సమయమున ఒక భక్తునికి మాత్రమే.

కొన్ని సమయములలో లక్ష్మన్ స్వామి నాకు హారతి పూజ చేయుదురు. నాకు నమస్కరించి ఆశీర్వాదము పొందెదరు. ఆ సంధర్భములలో వారిని నా గురువు వెలసియుండు మందిరమునకు వెళ్లి వారిని నమస్కరించిన పిదప వారప కావలసిన యెడల నాకు ప్రీతితో చెందిన నమస్కారములను కానుకలను సమర్పింప వచ్చును యని చెప్పెదను.

ఎందుకనగా నా గురువు ముందర నేను గడ్డిపరకను. ఆయన లేక నేను లేను. ఇదియే సత్యము. ఇంకను నా వద్ద నుండి  భక్తులకు లభించు ఆశీర్వాదములు, వరములు, దైవిక సంపత్తి ఫలితములు, అవి ఏవైనను, అవి అంతయు నిజముగ వారి వద్ద నుంచి అనగా సాయిబాబా వద్ద నుండే కలుగుతాయి. మీ ఒక్కొక్కరికినీ ఆశీర్వాచనములు.

--షివమ్మా తాయి ----

8. భక్తులకు నా ఆశీస్సులు, నన్ను దర్శించి, నా ఆశీర్వచనములు పొందుటకు యిష్టపడు భక్తులు గలరు. వారు దీని కొరకు నన్ను దర్శించుటకు వచ్చినపుడెల్ల, నేను నా గురువు గారి ఆశీస్సులతో నువ్వు వారి వద్ద(గురువు) వేడుకొని వారి అనుగ్రహము వలన భక్తులకు శాంతి, ఆనందము ఆత్మ ఉన్నతి మొదలగునవి కలుగ వలెనని కోరికను సమర్పించెదను. కావున సంపూర్ణముగా, నా ఆశీస్సులు యనునిది నిజముగ బాబా ఆశీస్సులే! ఆయన (షిరిడి బాబా గారి) ఉపదేశములు, మధుర పలుకులు అన్నియు భక్తులందరు తెలుసుకొని యున్నారు. కారణము వారిని గురించి వ్రాసియున్న పుస్తకములు మరియు పత్రికలే. అయినప్పటికిని భక్తులు నా వద్ధ నుంచి, నేను ఏమి చెప్పుటకు యిష్టపడుతున్నారో, యని యడిగినందువలన, నా ఆశీర్వాదములను కోరుట వలనను, సాయి భక్తులకు మిగిలిన వారందరికి, నేను చెప్పు కొనునది ఇదియే.

"మీరు సమర్ధ సద్గురువు షిరిడి సాయిబాబా వద్ద సర్వస్య శరణాగతి చేసినచో, మిమ్ములను ఏ ప్రశ్నలు దరిజేరవు. మీ జీవితమున మనశ్శాంతి, వసంతము తానై వచ్చిచేరును."

నా గురువు (షిరిడి సాయిబాబా) ఆశీర్వాచనము, నా ఆశీర్వాదము ఎల్లప్పుడు సకల జీవరాసులకు కలుగును. మీ అందరికీ నా పరిపూర్ణ ఆశీస్సులు.

మాత శివమ్మతాయి గారి చేవ్రాలు.

205-1970న షివమ్మతాయి సాయిలో ఐక్యము అయ్యారు.

# సాయితో తల్లి అనుభవాలు



# సాయితో తల్లి అనుభవాలు




